క్లుప్తంగా

ఎన్టీపీసీలో తీజ్ వేడుకలు


తీజ్ వేడుకల్లో కార్పొరేటర్ రమణారెడ్డి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ న్యూపీకే రామయ్యకాలనీలో తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎన్వీ రమణారెడ్డి, వీరాలాల్, మహిళలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న సంఘం నాయకులు

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని తిలక్‌నగర్‌లో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఒల్లాల జ్యోతి వివాహానికి యైటింక్లయిన్ కాలనీ పద్మశాలీ సేవా సంఘం స్పందించి రూ.18వేలు నగదు, వివాహానికి అవసరమైన పుస్తెమెట్టెలు, పెళ్లి చీర అందజేశారు. సంఘం అధ్యక్షుడు దేవనపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షుడు విజయ్ చంద్రశేఖర్, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, నాయకులు పసునూటి సాంబశివరావు, దుబ్బ కుమారస్వామి, దామ రశెట్టి మహేశ్ పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరణ

సుల్తానాబాద్: పట్టణంలోని శాస్త్రినగర్‌లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలురలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బైపీసీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, ఎంపీసీలో మిగిలిన ఎస్సీ కేటగిరీలో విద్యార్థుల నుంచి ఖాళీల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 31లోపు దరఖాస్తు చేయాలని సూచించారు. అర్హత గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో అదేరోజు కళాశాలలో హాజరు కావాలని కోరారు. ఆసక్తి గల విద్యార్థులు కులం, నివాసం, ఆదాయం, ఒరిజినల్ టీసీ, మెమో, ఆధార్ కార్డుతో కళాశాలలో సంప్రదించాలన్నారు.

నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

గోదావరిఖని: నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా ఉందని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పట్టణంలోని తిలక్‌నగర్‌లోని ఆయన నివాసంలో ఆదివారం అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లికి చెందిన కొట్టె ప్రశాంతికి మంజూరైన రూ.1.50వేలు, ఇందిరానగర్‌కు చెందిన బండారి ప్రశాంత్‌కు రూ.80వేల విలువ గల ఎల్‌వోసీ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే క్రమంలో కార్పొరేట్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స కోసం సీఎం ఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు.

29న మంథనిలో గద్దర్ సంతాప సభ

మంథని: మంథని డివిజన్ కళాకారుల ఆధ్వర్యంలో 29న మంథని అంబేడ్కర్ చౌరస్తాలో గద్దర్ సంతాప సభ నిర్వహిస్తున్నట్లు కళాకారులు ఏట రవి, డిల్లీ, దుబాసి శ్రీనివాస్, ఎస్వీఆర్ వెంకటేశ్ తెలిపారు. కవులు, కళాకారులు, మేధావులు పాల్గొనాలని కోరారు.

బీఎస్పీతోనే బీసీలకు సామాజిక న్యాయం


మాట్లాడుతున్న మారం సతీశ్

ఎలిగేడు: బీఎస్పీ అధికారంలోకి వస్తేనే బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని పార్టీ మండల అధ్యక్షుడు మారం సతీశ్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బీఎస్పీ సమావేశం జరిగింది. సతీశ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు ఏకమై పెద్దపల్లిలో బీఎస్పీ జెండా ఎగురవేయాలని కోరారు. నాయకులు ముత్యం రంజిత్‌ముదిరాజ్, పూరెల్ల నరేశ్‌గౌడ్, బాసంపల్లి నగేశ్, అల్లి రమేశ్, దుబాసి తిరుపతి, సాగర్, కనకం విజయ్, తాండ్ర స్వామి, న్యాతరి అజయ్, పూరెల్ల ప్రవీణ్, వంశీ, న్యాతరి ప్రశాంత్, కల్వల సతీశ్ పాల్గొన్నారు.

ఉచితంగా పుస్తకాల పంపిణీ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం బొంపల్లిలో ఆదివారం మహనీయుల చరిత్ర, భారత రాజ్యాంగం పుస్తకాలను ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు లింగమల్ల శంకర్ పంపిణీ చేశారు. ప్రతి ఆదివారం గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సర్పంచ్ అరికిల్ల లక్ష్మయ్య, బొంకూరి కైలాసం, ఆనంద్ ఉన్నారు.

రబీలోనైనా సాగునీరందేనా?

- ఐదేళ్లుగా కొనసాగుతున్న బ్రాహ్మణపల్లి ఎత్తిపోతల పనులు
- నిధుల మంజూరులో జాప్యం, సాంకేతికపరమైన సమస్యలు


తుదిదశకు చేరిన బ్రాహ్మణపల్లి ఎత్తిపోతల పథకం

రామగుండం: తలాపునే ఎల్లంపల్లి ప్రాజెక్టు జలకళను సంతరించుకొని ఉన్నా ప్రాజెక్టు పరిధిలోని సమీప గ్రామాలకు కనీసం సాగునీరు అందకపోవడంతో ఒకే పంటసాగుకు మాత్రమే పరిమితమైంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పాదనకు, హైదరాబాద్ జంట నగరాలకు తాగునీరు, మంథని నియోజకవర్గంలోని మిషన్ భగీరథ, సాగునీటి అవసరాలు, కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షలాది ఎకరాల ఆయకట్టుకు సాగునీరందిస్తూ కోట్లాది మంది ప్రజలకు దాహార్తిని తీర్చే ఎల్లంపల్లి ప్రాజెక్టు రామగుండం నియోజకవర్గంలోని రైతులు రెండు పంటలకు సాగుచేసేందుకు నీరు అందకపోవడం దురదృష్టకరం.

ఎత్తిపోతలతో భూములు సస్యశ్యామలం..

అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్–బ్రాహ్మణపల్లి గ్రామాల శివారులో 2018 ఫిబ్రవరి 27న రూ.75.74 కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకాన్ని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం అంతర్గాం మండలంలోని అన్ని గ్రామాలకు డిస్ట్రిబ్యూట్ అయ్యేలా ఎస్సారెస్పీ డీ–83 కాలువ 17ఎల్, 27ఎల్ ప్రాంతంలో ఎత్తిపోతలతో అనుసంధానం చేయడంతో మైనర్ల కాలువ ద్వారా అంతర్గాం, పాలకుర్తి మండలాల పరిధి గ్రామాల్లో 20వేల ఎకరాల చివరి ఆయకట్టును స్థిరీకరించేందుకు డిజైన్ చేశారు. ఫలితంగా నియోజకవర్గ పరిధిలో రెండు పంటలు సాగు చేసుకునేందుకు సమృద్ధిగా సాగునీరందే అవకాశం ఉండడంతో రైతులు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. నిధుల మంజూరులో జాప్యం, సాంకేతికపరమైన సమస్యలు, రెండేళ్లు కోవిడ్ తదితర కారణాలతో ఐదేళ్లవుతున్నా పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో రైతులు నిరుత్సాహానికి గురవుతున్నారు.

ఒకే పంట సాగు చేస్తున్న



నాకు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మా భూములకు సమీపంలోనే ఎత్తిపోతల పథకం నిర్మిస్తుంటే రెండు పంటలకు సమృద్ధిగా నీరందే అవకాశం ఉందని ఆనందపడ్డాను. కానీ ఐదేళ్లయినా పనులు పూర్తి కాలేదు. బోర్‌వెల్ వేసుకుందామంటే ఆర్థిక సమస్యలతో వేసుకోవడం లేదు. ఎలాగైనా ఎత్తిపోతలతో మడి తడుస్తుందని ఆశిస్తున్నా. ఇప్పుడు పత్తి పంట సాగు చేస్తున్న.

– దుబ్బయ్య, ముర్మూర్ రైతు

భూములు కోల్పోయినం



ఎల్లంపల్లి ప్రాజెక్టు అడుగు మా గ్రామమే. ప్రాజెక్టు నిర్మాణం కోసం బంగారం లాంటి భూములు అప్పగించాం. మిగిలిన కొంత భూమికి కనీసం రెండు పంటల సాగుకు నీరందలేదు. ఎత్తిపోతల పథకం పూర్తయితే నాకున్న నాలుగు ఎకరాల్లో రెండు పంటలు సాగు చేసుకునేవాడిని. ఎత్తిపోతలు పథకం శంకుస్థాపన తర్వాత భూముల ధరలు మాత్రం రెండింతలు పెరిగాయి. తొందరగా ఎత్తిపోతలు పూర్తి చేసి మా భూములకు సమృద్ధిగా సాగు నీరందిస్తే చాలు.

– ధర్మాజి నర్సయ్య, ఎల్లంపల్లి, రైతు

రబీ వరకు అందిస్తాం



పంపుహౌజ్ కాంక్రీట్ పనులు పూర్తయ్యాయి. రెండు మోటార్లు ఎరక్షన్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. పంపుహౌజ్‌కు ప్రత్యేక విద్యుత్ లైన్ వేసేందుకు ఎన్పీడీసీఎల్ కంపెనీకి టెండర్లను అప్పగించాం. రెండు నెలల్లోగా విద్యుత్ లైన్ వేసే నాటికి మోటార్ల ఎరక్షన్ పనులు పూర్తి చేసి రబీ సీజన్ నాటికి ఎత్తిపోతలు ప్రారంభిస్తాం.

– బండ విష్ణుప్రసాద్, ఈఈ, నీటిపారుదలశాఖ

18ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలి


మాట్లాడుతున్న ఆర్డీవో మధుమోహన్

సుల్తానాబాద్: 18ఏళ్లు నిండిన వారందరినీ ఓటరుగా నమోదు చేయాలని పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ బీఎల్‌వోలను ఆదేశించారు. మండల కేంద్రంలో బీఎల్‌వో స్పెషల్ క్యాంపెయిన్ కేంద్రాలను ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు కీలకమని, కులమతాలకు అతీతంగా ఓటుహక్కును నమోదు చేయాల్సిన బాధ్యత బీఎల్‌వోలపై ఉందన్నారు. వచ్చే నెల 5, 6, 7వ తేదీల్లో ఓటుహక్కు నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: అర్హులందరినీ ఓటరుగా నమోదు చేయాలని తహసీల్దార్ జాహెద్ పాషా బిల్‌వోలను ఆదేశించారు. ఓటరు నమోదు పారదర్శకంగా ఉండాలన్నారు. మండల కేంద్రంతోపాటు, పెగడపల్లి, గంగారం, పందిల్ల, మల్యాల, కిష్టంపేట తదితర గ్రామాల్లో తహసీల్దార్ పర్యటించారు. తహసీల్దార్ వెంట ఆర్‌ఐ వైశాలి, బీఎల్‌వోలు ఉన్నారు.

జూలపల్లి: రానున్న ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల సంఘం ఓటర్ల నమోదుకు శ్రీకారం చుట్టింది. మండల వ్యాప్తంగా మంచి స్పందన వచ్చింది. శని, ఆదివారాల్లో 13 గ్రామ పంచాయతీలలో 24 పోలింగ్ బూత్ స్థాయిలో 24 మంది బీఎల్‌వోలతో చేపట్టిన నూతన ఓటరు నమోదు, సవరణలకు కొత్తగా ఓటరు నమోదుకు ఫాం 6లో 132 దరఖాస్తులు రాగా, సవరణలకు ఫాం 8లో 37 వినతులు వచ్చాయని ఆర్‌ఐ సదయ్య తెలిపారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు శైలజ, నర్సమ్మ, ఉమారాణి, అలేఖ్య, సత్యమ్మ ఉన్నారు.

ఎలిగేడు: మండలంలోని 12గ్రామాల్లో 22 పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం రెండోరోజు బీఎల్‌వోల ద్వారా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు నమోదుకు మండలవ్యాప్తంగా దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ స్వర్ణ తెలిపారు. ఆర్‌ఐలు శైలజ, రజిత, బీఎల్వోలు పాల్గొన్నారు.

ఓదెల: మండలంలోని మడక, కనగర్తి, పొత్కపల్లి, ఓదెల, కొలనూర్ ఓటరు నమోదు కేంద్రాలను ఓదెల తహసీల్దార్ యాకన్న ఆదివారం సందర్శించారు. ఆయా సెంటర్‌లలో కొత్తగా నమోదైన ఓటర్ల సంఖ్య, పేర్లమార్పు, తప్పుల సవరణ గురించి బీఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. బీఎల్‌ఓలు నంద రాజేశ్వరి, ఆసరి మహేశ్వరి, క్యాదాసి లక్ష్మి, పల్లె సుజాత పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కమాన్‌పూర్: మండలంలోని కమాన్‌పూర్, జూలపల్లి, పెంచికల్‌పేట గ్రామాన్ని పోలింగ్ కేంద్రాలను ఆదివారం తహసీల్దార్ రామ్మోహన్‌రెడ్డి పరిశీలించారు. కేంద్రాల్లోని వసతులను పరిశీలించి ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రతలపై సిబ్బందికి సూచించారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న ఐలయ్యయాదవ్

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో ఎస్‌డీఎఫ్ నిధులు రూ3లక్షల వ్యయంతో సీసీరోడ్ల పనులను రైతు సమన్వయ సమితి మండల డైరెక్టర్ బండారి ఐలయ్యయాదవ్ ఆదివారం ప్రారంభించారు. పెద్దపల్లి మార్కెట్ వైస్‌చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, ఉపసర్పంచు పాకాల సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సామ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ నష్ట పరిహారం చెల్లించాలి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ప్రాభావిత గ్రామమైన రామగిరి మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధి మంగళపల్లికి చెందిన మంచినీటి వాటర్ ట్యాంక్ సింగరేణి బ్లాస్టింగ్‌లతో కూలిపోయిందని సర్పంచ్ చింతపట్ల నాగరాజు ఆరోపించారు. కూలిన వాటర్ ట్యాంక్‌కు పరిహారం చెల్లించాలని సర్పంచ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

✦ మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక

ఎలిగేడు: మండలస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరషన్ ఆఫ్ ఇండియా సెలక్షన్స్ మండలంలోని అన్ని పాఠశాలల బాలురు, బాలికలకు అండర్–14, అండర్–17 కేటగిరీల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో మండల స్థాయి పోటీలు ఎలిగేడు జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 29, 30వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎంఈవో కవిత తెలిపారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు భోజన సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు.

✦ కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని విద్యానగర్‌లో విజయమ్మ ఫౌండేషన్ ద్వారా కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు విజయమ్మ ఫౌండేషన్ ద్వారా ముస్లిం మహిళల స్వయం ఉపాధికోసం మహిళా సాధికారత కేంద్రాన్ని ప్రారంభించినట్లు కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యురాలు తస్లిమా భాను తెలిపారు. కార్పొరేటర్ ఇంజపూరి పులేందర్ పాల్గొన్నారు.

✦ పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

జూలపల్లి: మండలంలోని చీమలపేటకు చెందిన తొంటి రాజేశం సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో పోలీసులుకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ప్రత్యేక యాప్ ద్వారా గుర్తించగా ఎస్సై వెంకటకృష్ణ ఆదివారం బాధితుడికి అందజేశారు.

✦ అనారోగ్యంతో ఎంపీపీ తండ్రి మృతి

జూలపల్లి: ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి తండ్రి నోముల అంజిరెడ్డి (60) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ చనిపోయారు. జూలపల్లిలో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు.

✦ బీఆర్ఎస్‌కు మాజీ మేయర్ రాజీనామా

గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ తొలి మహిళా మేయర్‌గా పనిచేసిన జాలి రాజమణి బీఆర్ఎస్‌కు ఆదివారం రాజీనామా చేసినట్లు తెలిపారు. వ్యక్తిగత కారణాలతో పార్టీకి రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

✦ గద్దర్‌కు నివాళి

పెద్దపల్లిరూరల్: జననాట్యమండలిలో కీలకభూమికను పోషించిన గద్దర్, సియాసత్ ఉర్దూ పత్రిక ఎడిటర్ జహీర్‌అలీఖాన్‌కు ప్రజాసంఘాల నేతలు ఆదివారం నివాళి అర్పించారు. నాయకులు మాదన కుమారస్వామి, బాలసాని రాజయ్య, కొమురయ్య, అభినవ్, సుచరిత, లక్ష్మణ్, మల్లాగౌడ్, రాజు, నరేందర్, రాజమల్లయ్య, రాజు ఉన్నారు.

✦ 'గురుకులం'లో ప్రవేశాలకు ఆహ్వానం

ధర్మారం: మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులం బాలిక విద్యాలయంలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ గిరిజ తెలిపారు. ఇంటర్ సీజీటీలో 7 ఖాళీలుండగా ఇందులో ఎస్సీ 1, బీసీ 4, మైనార్టీ 1, ఇతరులకు 1 సీటు కేటాయించారు. ఎంపీసీలో ఒక సీటు ఖాళీ ఉండగా ఎస్సీలకు కేటాయించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు 30లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

✦ హైదరాబాద్‌కు తరలిన పెరుక కులస్తులు

ముత్తారం: హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన పెరుక కులస్తుల భవన నిర్మాణ సభకు ముత్తారం మాజీ ఎంపీపీ, రైతుబంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, మచ్చుపేట మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్ ఆధ్వర్యంలో మండలంలోని పెరుక కులస్తులు వెళ్లారు. దుండె రాజేందర్, ముత్తె శ్రీనివాస్, కిల్లిశెట్టి రమేశ్, రాజు, తిరుపతి, మధూకర్, కుమార్ ఉన్నారు.

దళితబంధు ప్రొసీడింగ్ కాపీల దహనం



ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

మంథని: మంథని మండలంలో దళితబంధు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగలేదని దళిత సంఘాల నాయకులు బూదిత తిరుపతి, గణేశ్, ఆర్ల సందీప్, బోసిల్లి శంకర్, మంథని కృష్ణ, విరుగురాల ప్రసాద్ ఆరోపించారు. ఆదివారం మంథని ప్రధాన చౌరస్తాలో దళితబంధు ప్రొసీడింగ్ కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు.

హిందూ దేవుళ్లపై చిన్నచూపు తగదు

రామగిరి: సింగరేణి అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా హిందూ దేవతల విగ్రహాలను తొలిగించడం సరికాదని, హిందూ దేవుళ్లపై చిన్న చూపు తగదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి అన్నారు. సింగరేణి అధికారులు లద్నాపూర్ గ్రామంలోని పోచమ్మ విగ్రహాన్ని తొలగించారని ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వారికి సంఘీభావం తెలిపారు. బీజేపీ సీనియర్ నాయకులు ముల్మూరి శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్‌చార్జి తోట్ల రాజు, ఐలయ్య, చక్రి పాల్గొన్నారు.

బహుజన రాజ్యంతోనే న్యాయం


గ్రామస్తులకు వివరిస్తున్న దాసరి ఉష

సుల్తానాబాద్‌రూరల్: బహుజన రాజ్యంతోనే బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని బీఎస్పీ డివిజన్ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో ఆదివారం మన ఊరు –మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. బీఎస్పీ అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు జరిగే సంక్షేమ పథకాలపై వివరించారు. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి బీఎస్పీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ఆశీర్వించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజు, జోనల్ కన్వీనర్ సవిత, మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్న, ఉపాధ్యక్షుడు వెంకటేశ్ ఉన్నారు.

సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి


మాట్లాడుతున్న రామగుండం ఎస్సై వెంకట్

రామగుండం: అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వొద్దని, సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని రామగుండం ఎస్సై బోయ వెంకట్ అన్నారు. ఈ మేరకు ఆదివారం రాత్రి రామగుండం రైల్వేస్టేషన్ ఏరియా అక్బర్‌నగర్‌లో అంతర్గాం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించి ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామగుండం సీఐ చంద్రశేఖర్‌గౌడ్, అంతర్గాం ఎస్సై బోగె సంతోష్‌కుమార్, గోదావరిఖని ఎస్సై బత్తుల శరణ్య, రామగుండం ఏఎస్సై పులి సుదర్శన్, చక్రపాణి, అజీజ్, సాగి ప్రభాకర్‌రావు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో బీజేపీ విజయం ఖాయం


మాట్లాడుతున్న తుల్జాపూర్ ఎమ్మెల్యే జగజ్జిత్‌సిన్హా

జ్యోతినగర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని మహారాష్ట్ర తుల్జాపూర్ ఎమ్మెల్యే రాణా జగజ్జిత్ సిన్హా పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్ జ్యోతిభవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ పరిశ్రమలకు నెలవైన రామగుండం ప్రాంతంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని, పరిశ్రమల ఏర్పాటుతో అనేక మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ దుబాసి లలిత ఎమ్మెల్యేకు రాఖీ కట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, కార్పొరేటర్లు దుబాసి లలిత, కిషన్‌రెడ్డి, నాయకులు వడ్డెపల్లి రాంచెందర్, కోమల్ల మహేశ్, సుల్వ లక్ష్మీనర్సయ్య, మిట్టపల్లి సతీశ్, లక్ష్మణ్ యాదవ్, కమలాకర్, కిషన్, గాండ్ల స్వరూప పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి


సమావేశంలో పాల్గొన్న నాయకులు

పెద్దపల్లిరూరల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీధర్, అశోక్‌కుమార్, రాములు, శ్యాం, గద్దె శ్రీనివాస్, అంజన్‌బాబు డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలని కోరుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. జూలైలో కొత్త పీఆర్‌సీ కమిటీ వేయాల్సి ఉన్నా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు రాజనర్సయ్య, రాజమౌళి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, రాజయ్య, రాములు, సుదర్శన్‌రెడ్డి, కొమురయ్య, స్వామి, అశోక్‌కుమార్, కిరణ్ ఉన్నారు.

అర్హులందరికీ పథకాలు అందడం లేదు

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయంటూ గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు అర్హులందరికీ ఆ పథకాలను ఎందుకు అందించడం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేశ్‌రెడ్డి ప్రశ్నించారు. పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసిన అనంతరం తిలక్‌నగర్ వాసులతో కలిసి టిఫిన్ బైటక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీలోని పేదలకు అందుతున్న పథకాల గురించి ఆరా తీశారు. అర్హత ఉన్నా ఆసరా పింఛన్ అందడం లేదని పలువురు సురేశ్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ సారథ్యంలో నీతివంతమైన పాలన సాగుతోందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీకే అండగా నిలవాలని కోరారు. నాయకులు ప్రమోద్‌కుమార్, కాలనీకి చెందిన బొడ్డుపల్లి సంపత్, ముక్కెర భారతి, శంకర్, అరవింద్, లక్ష్మి, మణెమ్మ, పద్మ, స్వప్న, స్వరూప, కుమారస్వామి, చైతన్య, మహేశ్, సాగర్, రవి, నవీన్ పాల్గొన్నారు.

ఖమ్మంపల్లి ఎస్సీకాలనీకి కరెంట్ కట్

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లి ఎస్సీకాలనీలో ఆదివారం ట్రాన్స్‌కో అధికారులు కరెంట్ కట్ చేయడంతో కాలనీవాసులు అంధకారంలో నానా తంటాలు పడుతున్నారు. బిల్లులు చెల్లించాలని ముందస్తు సమాచారం ఇవ్వకుండానే కరెంట్ కట్ చేశారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. కరెంట్ ఎందుకు కట్ చేశారని సర్పంచ్ సముద్రాల రమేశ్, స్థానికులు ఏఈని ప్రశ్నిస్తే బిల్లులు చెల్లించలేదని కట్ చేశామని, కరెంట్ ఇచ్చేది లేదని తేల్చిచెప్పాడని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని సర్పంచ్ తెలిపారు. కరెంట్ కట్ చేయడంతో చీకట్లో చిన్నపిల్లలు, పిల్లతల్లులు తిప్పలు పడ్డారు.

హైదరాబాద్‌కు తరలిన మున్నూరుకాపు నాయకులు

ముత్తారం: హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన మున్నూరుకాపు ప్లీనరీ సమావేశానికి ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్, నాయకులు చల్ల సమ్మయ్యపటేల్, బిరుదు శ్రీనివాస్ పటేల్, ఉప్పు శ్రీను పటేల్ ఆధ్వర్యంలో పలువురు మూన్నూరు కాపులు బయులు దేరారు. మున్నూరుకాపు సభలో పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ పటేల్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌పటేల్‌ను మండల మున్నూరుకాపు నాయకులు కలిశారు.

పెద్దపల్లిరూరల్: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్ సాధనకోసం హైద్రాబాద్‌లో తలపెట్టిన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం పెద్దపల్లి నుంచి సంఘ నాయకులు తరలివెళ్లారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణ నుంచి బయలుదేరి వెళ్లారు. మార్కెట్‌కమిటీ చైర్మన్ జడల సురేందర్, జెడ్పీటీసీ బండారి రామ్మూర్తి, నాయకులు రామస్వామి, కడారి కొమురేశ్, ఉప్పు శివ ఉన్నారు.


మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

జ్యోతినగర్: హైదరాబాద్‌లో 29న జరగనున్న మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లో జరిగిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లవుతున్నా.. అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న మహాధర్నాలో కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

సుల్తానాబాద్: వయోవృద్ధులు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. మున్సిపల్ పరిధిలో కలెక్టర్ ముజమిల్‌ఖాన్ ఆదేశాల మేరకు మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత ప్రారంభించారు. డాక్టర్లు శ్రీజ, సింధూజ, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, సభ్యులు డీవీఎస్ మూర్తి, డాక్టర్ శ్రీరామ్, సూపర్‌వైజర్ వెంకట్‌రెడ్డి, అజీజ్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయండి


మాట్లాడుతున్న థౌర ఎమ్మెల్యే సుశాంత్

మంథని: మంథని నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వెనుకబాటుకు గురైందని, ఇక్కడి ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అస్సాం రాష్ట్ర థౌర ఎమ్మెల్యే సుశాంత్ అన్నారు. మంథనిలో పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి మంథనిలో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. మంథని మండలం నాగెపల్లి నుంచి పలువురు బీజేపీలో చేరారు. జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్, పార్లమెంట్ కన్వీనర్ మల్లికార్జున్, మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, గొట్టిముక్కుల సురేశ్, నియోజకవర్గ కన్వీనర్ మల్క మోహన్, కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతి కుమార్, పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, బీఎస్‌పి ఇన్‌చార్జి చిలువేరు సతీశ్, కార్యక్రమ కన్వీనర్ ఎడ్ల సదాశివ్ ఉన్నారు.